



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 289 | జూన్ 17 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# తండ్రి అడుగుజాడలో తనయుడు... పైడాకుల అశోక్ పటేల్ ప్రస్థానం



- రైతు కుటుంబం నుంచి **డీసీసీ అధ్యక్ష పదవి వరకు**
- అంకితభావం, పట్టుదలతో రాజకీయాల్లో దూసుకెళ్తూ..
- యువ నాయకుడిగా గుర్తింపు.. కాంగ్రెస్‌లో కొత్త శక్తిగా అవతారం
- ప్రజలతో మమేకం.. అభివృద్ధే లక్ష్యం.. నమ్మకమే అయుధంగా ముందుకు..

**ములుగు జిల్లా,మన దునియా ప్రతినిధి:జూన్16**

రాజకీయాల్లో వారసత్వం మాత్రమే కాదు, ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యల కోసం పోరాడితేనే నాయకుడిగా గుర్తింపు లభిస్తుంది. అలాంటి నాయకుల్లో ఒకరిగా నిలిచారు పైడాకుల అశోక్ పటేల్. రైతు కుటుంబంలో జన్మించి, తండ్రి చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని గ్రామస్థాయి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన నేడు ములుగు జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.తండ్రి ప్రజాసేవా స్ఫూర్తిని చిన్ననాటి నుంచే అలవర్చుకున్న అశోక్ పటేల్, ప్రజల సమస్యలపై స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గ్రామాలు, మండలాలు తిరుగుతూ కార్యకర్తలను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పార్టీ కష్టకాలంలోనూ వెన్నంటి నిలిచి కార్యకర్తలకు ధైర్యం చెప్పిన నాయకుడిగా గుర్తింపు పొందారు.

రైతు కుటుంబ నేపథ్యం కారణంగా వ్యవసాయ సమస్యలపై ప్రత్యేక అవగాహన కలిగిన అశోక్

(మిగతా 2వ పేజీలో..)

## ఆటో కార్మికుల కార్పొరేషన్1000 కోట్ల తో ఏర్పాటు చేయాలి ఆటో డ్రైవర్లకు నెలకు 20000 వేల రూపాయలు వెంటనే చెల్లించాలి

### పొట్ట మధుకర్ జిల్లా అధ్యక్షులు ఆటో యూనియన్

**మన దునియా, జూన్ 16,మంచిర్యాల జిల్లా**

రాష్ట్ర పర్యటనలో భాగంగా బాయి బాట కార్యక్రమానికి మంచిర్యాల జిల్లాకు విచ్చేసిన కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సేన కి మంచిర్యాల ఆటో యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ యందు ఆటో కార్మికుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు

(మిగతా 2వ పేజీలో..)



## దేవాలయాల్లో విఐపి దర్శనాల రద్దు?

### తమిళనాడు బాటలో తెలుగు రాష్ట్రాలు నడుస్తాయా?
### దేవుడి ముందు అందరూ సమానమే
### విఐపి దర్శనాలు రద్దుపై తెలుగు రాష్ట్రాల వైపు చూపు

**మన దునియా,తమిళనాడు:జూన్16**

తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో విఐపి, ప్రత్యేక దర్శనాలను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దేవుడి ముందు అందరూ సమానమే అనే ఉద్దేశంతో ఈ నిర్ణయం




(మిగతా 2వ పేజీలో..)

## గురుకుల పాఠశాలల్లో పిల్లలకు పెట్టే గుడ్లు, పప్పులో రూ.2000 కోట్ల స్కామ్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది

**మన దునియా,హైదరాబాద్:జూన్ 16**

పిల్లలకు పెట్టే గుడ్లు, పప్పులో ఎవరైనా స్కామ్ చేస్తారా?మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ నాకు ఛాలెంజ్ విసురుతున్నారు.. మేము కొన్నదే రూ.650 కోట్లకు కొంటే రూ.2000 కోట్ల స్కామ్ ఎక్కడి నుండి వచ్చిందని అంటున్నారు మీ డిపార్టుమెంట్లో మంత్రులుగా ఉండి అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో ఉన్నారు యూనిఫాంలు, బైల కోసం రూ. 1200 కోట్ల టెండర్ పిలిస్తే, ఉప్పులు, పప్పులు, చికెన్ కోసం రూ.800 కోట్ల టెండర్ పిలిచారు.. రెండు కలిపితే రూ.2000 కోట్లు టెండర్లు పిలిచిన విషయం ఈ మంత్రులకు తెలియకపోతే మీరు ఏం పాలన చేస్తున్నారో

(మిగతా 2వ పేజీలో..)



## విత్తనాల నుంచి కొనుగోళ్ళ దాకా..

### సమగ్ర కార్యాచరణకు అధికారుల ప్రత్యేక కమిటీ
### రైతు వేదికల్లో విత్తనాలు, ఎరువుల పంపిణీ ..
### ఎరువులపైన కేంద్రం పైన ఎప్పటికప్పుడు ఒత్తిడి..
### ఎంపీలతో కలిసి కేంద్రం వద్దకు మంత్రుల టీం
### వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:జూన్16**



రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు.ఎంసి ఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో..)

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# దేవాలయాల్లో వీఐపి దర్శనాల రద్దు?

(మొదటి పేజీ తరువాయి)

తీసుకున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇలాంటి నిర్ణయం వస్తుందా అనే చర్చ భక్తుల్లో మొదలైంది.

తమిళనాడులో ఏం జరిగింది?

తమిళనాడు దేవాదాయ శాఖ పరిధిలోని ప్రధాన ఆలయాలైన మధురై మీనాక్షి, రామేశ్వరం, శ్రీరంగం సహా అన్ని దేవాలయాల్లో ఇకపై వీఐపి దర్శనం, ప్రత్యేక క్యూ లైన్లు ఉండవు. సామాన్య భక్తులతో పాటే ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా సాధారణ క్యూలైన్లోనే వెళ్లాల్సి ఉంటుంది. పండుగలు, రద్దీ రోజుల్లో కూడా ఈ నిబంధన వర్తిస్తుంది.

తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి:

తెలంగాణలో యాద్రి, వేములవాడ, భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల, శ్రీశైలం, సింహాచలం, అన్నవరం లాంటి ప్రధాన ఆలయాల్లో ప్రస్తుతం వీఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక టికెట్లు, సిఫార్సు లేఖల దర్శనాలు అమల్లో ఉన్నాయి. పండుగలు, సెలవు దినాల్లో సామాన్య భక్తులు గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండాల్సి వస్తోంది.

భక్తుల అభిప్రాయం:

"దేవుడి దగ్గర అందరూ సమానమే. డబ్బు, హోదా ఉన్నవాళ్లకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం ఉండకూడదు" అని పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆలయాల ఆదాయానికి ప్రత్యేక దర్శన టికెట్లు కీలకమని, వృద్ధులు, వికలాంగులకు ఇబ్బంది అవుతుందని మరికొందరు అంటున్నారు.

ప్రభుత్వాలు ఏం చేస్తాయి?

తమిళనాడు నిర్ణయంపై తెలుగు రాష్ట్రాల భక్తుల నుంచి సానుకూల స్పందన వస్తోంది. తెలంగాణ, ఏపీ దేవాదాయ శాఖలు కూడా ఈ దిశగా ఆలోచిస్తాయా? లేక ప్రస్తుత విధానాన్నే కొనసాగిస్తాయా? అనేది వేచి చూడాలి. సమానత్వం, ఆలయ ఆదాయం, భక్తుల సౌకర్యం మధ్య సమతుల్యత సాధించడం ప్రభుత్వాల ముందున్న సవాల్.

## ఆటో కార్మికుల కార్పొరేషన్1000 కోట్ల తో ఏర్పాటు చేయాలి ఆటో డ్రైవర్లకు నెలకు 20000 వేల రూపాయలు వెంటనే చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

ముందు ఇచ్చిన హామీ ప్రతి ఆటో డ్రైవర్ కు 12 వేల రూపాయలు ఇప్పటివరకు చెల్లించలేదని ఆటో కార్పోరేషన్ 100 కోట్లతో ఏర్పాటు చేసి ఆటో కార్మికు చేయూతనిచ్చి ఆదుకోవాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం వలన ఆటో కార్మికులు గిరాకులు లేక ఆర్థికంగా చితికి పోతున్నారని రాష్ట్రవ్యాప్తంగా 150 మంది కుటుంబ పోషణ బరువై ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆటో కార్మికుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్లలో ఉచిత విద్యను కల్పించాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం కవిత కి ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం కచ్చితంగా గళం విప్పుతామని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని మీ సమస్యలు పరిస్కారం అయ్యే వరకు మీ వెంటే ఉంటామని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ అధ్యక్షులు పులి రాజేందర్ గౌడ్, (రిక్కి) సమ్మయ్య,శనిగరపు రాజలింగు, గోగుల మధు, లింగంపల్లి మొగిలి, ఎలుక తూరి ప్రశాంత్ గుగ్లోత్ విజేయ్ చుంచు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో పిల్లలకు పెట్టే గుడ్లు, పప్పులో రూ.2000 కోట్ల స్కామ్ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది

(మొదటి పేజీ తరువాయి)

నాకు అర్థం కావడం లేదు ఎంత కొన్నారో, ఎంత టెండర్లు పిలిచారు తెలియలేదు అంటే మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను ముఖ్యమంత్రే మొత్తం టెండర్లు పిలిచి ఆ అనుముల అన్నా తమ్ముళ్లు మొత్తం మింగుతున్నారు.. అందుకే మీకు ఏమీ తెలియదు కోటిమంది మహిళలను కోటీశ్వర్లను చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడు.. కోటి మంది మహిళలు కోటీశ్వర్లు కాలేదు కానీ అనుముల వారి నలుగురు అన్నా తమ్ముళ్లు మాత్రం కోటీశ్వర్లు అయ్యారు

# తండ్రి అడుగుజాడలో తనయుడు...

పటేల్, రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటూ వచ్చారు. యువత, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా పలు సందర్భాల్లో తన గళాన్ని వినిపించారు.పార్టీ పట్ల అంకితభావం, ప్రజలతో సత్సంబంధాలు, నాయకత్వ లక్షణాలను గుర్తించిన కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనకు ములుగు జిల్లా డీసీసీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవను లక్ష్యంగా పెట్టుకున్న అశోక్ పటేల్ ప్రస్థానం ప్రస్తుతం ములుగు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రైతు కుటుంబం నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుంటూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ముందుకు సాగుతున్న పైడాకుల అశోక్ పటేల్ రాజకీయ ప్రస్థానం మరిన్ని మైలురాళ్లు అధిగమించాలని ఆయన అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# విత్తనాల నుంచి కొనుగోళ్ళ దాకా..

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి , వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్లలో ఇప్పటివరకు ఉన్న అనుభవాలు, రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలను సమీక్ష సమావేశంలో చర్చించారు. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వచ్చే సీజన్ నుంచే కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పుడే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని అదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పనిచేసే ఈ కమిటీలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, సివిల్ సప్లయిస్ మేనేజింగ్ డైరెక్టర్, ప్లానింగ్ విభాగం కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.విత్తనాల పంపిణీ మొదలు పంట వేసినప్పటి నుంచే అన్ని గ్రామాల్లో రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, పంట ఉత్పత్తుల అంచనాలు, ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు వివిధ దశల్లో చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు ఈ ప్రక్రియకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటుంది.ఏ రైతు ఏ పంట వేశాడు.. ఏ గ్రామంలో ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయనే వివరాలు కచ్చితంగా క్షేత్ర స్థాయి పరిశీలనతో నమోదు చేయాలని చెప్పారు.కనీస మద్దతు ధరలు, కేంద్రం నిర్దేశించిన కోటాలను అనుసరించి రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు ధాన్యం కొనుగోళ్ల సమయంలో అకాల వర్షాలు, తూకం, రవాణా, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు.సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్న నేపథ్యంలో 7 రకాల సన్న వడ్ల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని చెప్పారు. రైతు వేదికల్లోనే సన్న వడ్ల విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి డేటా సేకరించాలని, ధాన్యం దిగుబడిపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. రైతు వేదికలను ఇకపై రైతులకు ఉపయోగపడే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతులు అక్కడే తమ వివరాలు నమోదు చేసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రతి రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్ విభాగాల నుంచి ఒక్కో అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాల్లో వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అదనపు కలెక్టర్లకు అప్పగించాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ ఆధారిత విధానాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని విత్తనాల నుంచి కొనుగోళ్ల వరకు మొత్తం వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ప్రారంభించిన ఏఐ పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలు అధ్యయనం చేయాలని, రైతులకు ఉపయోగంగా ఉంటే మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు.ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్ని రకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారా బుక్ చేసే విధానం తీసుకురావాలని సీఎం ఆదేశించారు. యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకున్న యూరియాను రైతు వేదికల ద్వారా పంపిణీ చేయాలని సూచించారు. యూరియా పంపిణీ బాధ్యతను జిల్లా అదనపు కలెక్టర్లకు అప్పగించాలని చెప్పారు. ఖరీఫ్ సీజన్ కు అవసరమైన యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడు కేంద్రానికి లేఖలు రాయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ముఖ్యమంత్రి సూచించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు అత్యధికంగా తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎరువుల పరిస్థితిపై అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించి, వాస్తవ పరిస్థితిని వివరించాలని సూచించారు. అవసరమైతే మంత్రులు, ఎంపీల బృందం ఢిల్లీ కి వెళ్లి కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని చెప్పారు.మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వ్యాపారులకు తలొగ్గకుండా ఈ సారి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిన కారణంగా మొక్క జొన్న కొనుగోళ్లతో వచ్చే నష్టం తగ్గించగలిగామని సీఎం వివరించారు. గతంలో రూ. 13 వేలకు టన్ను అమ్మిన పరిస్థితి ఉందని.. ఈసారి దాదాపు రూ. 21 వేలకు పైగా టెండర్ రేట్ వచ్చిందని చెప్పారు. ఆయిల్‌ఫెడ్‌ను మరింత బలోపేతం చేసి లాభలదిశలో నడిపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ డైరీని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సకాలంలో పాల రైతులకు చెల్లింపులు జరపాలని సూచించారు.

# హైదరాబాద్‌లో 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'.. రేవంత్‌రెడ్డి సర్కార్ సంచలన నిర్ణయం!

భాగ్యనగరంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గ్లోబల్ ఐకాన్‌గా ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గౌరవార్థం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ఒక ప్రముఖ రహదారికి 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ' (ఇశీఅఋశ్రీఏ ుతీబఎజూ ూాజవఅబవ)గా నామకరణం చేయనున్నారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న ప్రస్తుత 'యూఎస్ కాన్సులేట్ రోడ్డు'ను ఈ పేరుతో మార్చనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. జూన్ 23న ఈ రోడ్డును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించనున్నారు.అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం (జులై 4)కి ముందే జరగనున్న ఈ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు భారతదేశంలో అమెరికా రాయబారి (ఖ.ూ. ూాఎఝంయిఖఎశీ) సెర్గియో గోర్, పలువురు ఉన్నతాధికారులు, దౌత్యవేత్తలు, ఐటీ పరిశ్రమ ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఐటీ రంగానికి, ఆర్థిక వృద్ధికి అమెరికా అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా, అలాగే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు గాను ట్రంప్ పేరును ప్రతిపాదిస్తూ గతంలో రేవంత్‌రెడ్డి చేసిన ఆలోచన ఇప్పుడు కార్యరూపం దాల్చింది. గ్లోబల్ సిటీగా మార్చే వ్యూహం.. రేగిన రాజకీయ సెగ

హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల హబ్‌గా మార్చడంలో భాగంగా కీలక రహదారులకు గ్లోబల్ బ్రాండ్లు, ప్రముఖుల పేర్లు పెట్టే బృహత్తర ప్రాజెక్టులో ఇది భాగం. ఇటీవల రావిర్యాల ఇంటర్‌ఛేంజ్‌కు పారిశ్రామిక దిగ్గజం 'రతన్ టాటా' పేరు పెట్టిన ప్రభుత్వం.. రాబోయే రోజుల్లో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల పేర్లను కూడా కొన్ని జంక్షన్లకు పెట్టాలని భావిస్తోంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' కంటే ముందే అంతర్జాతీయ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించేందుకు ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు.ఈ నిర్ణయంపై రాష్ట్రంలో రాజకీయ రగడ మొదలైంది. రోడ్ల పేర్ల మార్పుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ ప్రాధాన్యతలను తప్పుబడుతోంది. అయినప్పటికీ, ఈ నిర్ణయం వల్ల అంతర్జాతీయంగా హైదరాబాద్ ప్రొఫైల్ మరింత పెరుగుతుందని, ఐటీ రంగంలోని లక్షలాది మంది యువ నిపుణులకు అమెరికా కంపెనీలతో మరిన్ని కొత్త అవకాశాలు దక్కుతాయని మద్దతుదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



File Photo

# పస్ర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ







**మన దునియా,ములుగు జిల్లా పస్ర:జూన్ 16**

ములుగు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రామ్నాథ్ కేకాన్ పస్ర పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులతో కలిసి స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించిన ఎస్పీ, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని రిసెప్షన్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతో పాటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. ముఖ్యంగా వరదలు సంభవించే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, సహాయక చర్యలపై పూర్తి అవగాహనతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన ఎస్పీ, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రవీందర్, దయాకర్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన ప్రయాణం మత్తురహిత సమాజం కోసం అందరం కలిసి ముందుకు సాగుదాం

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**రోడ్డు భద్రత పట్ల బాధ్యతగా వ్యవహరిద్దాం డ్రగ్స్‌కు 'నో' చెప్పుదాం భవిష్యత్తు లక్ష్యాలను సాధిద్దాం యువతకు సీపీ పిలుపు**

**మన దునియా, జూన్ 16,మంచిర్యాల**



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని బెల్లంపల్లి డివిజన్ తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల తాళ్ల గురజాల గ్రామంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి యువతకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు భద్రతా నియమాలు,ట్రాఫిక్ నిబంధనలు,హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డీసీపీ మాట్లాడుతూరాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడడమే తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ,గౌరవ ముఖ్యమంత్రి,డీజీపీ మరియు పోలీస్ కమిషనర్ లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా, కుటుంబాలు ఇబ్బందులకు గురికాకుండా,శారీరక వైకల్యాలకు లోనుకాకుండా ఉండేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్,ట్రిపుల్ రైడింగ్,రాంగ్‌రూట్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రతతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగానికి సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించినట్లయితే తల్లిదండ్రులు,వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. రోడ్డు భద్రత,మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డీసీపీ కోరారు. సీపీ మాట్లాడుతూ యువత క్రమశిక్షణతో, స్పష్టమైన లక్ష్యంతో జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. యువత సరైన మార్గంలో నడిస్తే వారికి, వారి కుటుంబాలకు, సమాజానికి, రాష్ట్రానికి మేలు జరుగుతుందని,దారి తప్పితే అందరికీ నష్టం కలుగుతుందని అన్నారు. వాహనం నడపడం ఒక బాధ్యత అని పేర్కొంటూ,18 సంవత్సరాలు నిండిన వారే వాహనాలు నడపాలని సూచించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రహదారి నిబంధనలు పాటించాలని, ఎడమవైపున ప్రయాణించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలకు బీమా (ఇన్సూరెన్స్) తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా తమతో పాటు ఇతర ప్రయాణికుల భద్రత కూడా కాపాడబడుతుందని అన్నారు. మత్తు పదార్థాల విషయంలో యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల జీవితాన్ని నాశనం చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. స్నేహితుల ప్రలోభాలకు లోనై ఒక్కసారి ప్రయత్నించినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. తమ పరిసరాల్లో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలై ఉంటే వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో పాటు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మత్తు పదార్థాల బారిన పడిన యువతను బాధితులుగా పరిగణిస్తూ వారికి సహాయం చేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అయితే మత్తు పదార్థాలను విక్రయించే వారు, సరఫరా చేసే వారు, యువతను ఈ వ్యసనంలోకి నెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత అందరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ,మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన, బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపాలని సీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతలో ఆర్మీ,పోలీస్ శాఖల్లో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న పలువురు యువకులు ఉత్సాహంగా పుష్-అప్స్ ప్రదర్శించారు. వారి ప్రతిభను గమనించిన పోలీస్ కమిషనర్, డీసీపీ ఇతర పోలీస్ అధికారులు యువతను అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఓ యువకుడిని పోలీస్ కమిషనర్ శాలువాతో సత్కరించి రూ.500 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, ఎస్ఐలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు,యువత పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్పీ నరసింహ సూచనలు.. క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్

**మన దునియా,సూర్యాపేట జిల్లా:జూన్ 16**



నూతన విద్యా సంవత్సరంలో అడుగుపెడుతున్న విద్యార్థులకు సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చెడు అలవాట్లు, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాకు పరిమితంగా సమయం కేటాయించి చదువుపై దృష్టి సారించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. క్రమశిక్షణ, ఏకాగ్రత, మంచి స్నేహాలతో ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు. విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఎల్‌ఏ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం

**మన దునియా, జూన్ 16,మంచిర్యాల**



సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) పైబిఎల్ ఏ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్ పై అవగాహన కల్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రతి బూత్ లో ఇంటింటికి వెళ్ళి ఓటు నమోదయ్యేలా చూడాలని, అర్హులైన ఏ ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని సూచించారు. సరైన పత్రాలు లేని ఓటర్లను తొలగించే ప్రమాదం ఉన్నందున బి ఎల్ ఏ లు వారికి పూర్తి సహకారం అందించి ఓటరుగా గుర్తింపు పొందే బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్ పై అవగాహన కల్పించుట కొరకు కో-ఆర్డినేటర్లను నియమించామని ఎలాంటి సందేహాలున్న వారిని సంప్రదించాలని కోరారు.

## అనిల్ కు నివాళులర్పించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి


**మన దునియా, జూన్ - 16**



సంగేం మండలం గవిచర్ల గ్రామవాసి అల్లం అనిల్ మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వెంటనే గవిచర్ల కు చేరుకొని అనిల్ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ తొందర లేకుండా పనులు చేసుకోవాలని సూచించి వారి ఆత్మకు మనశాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాష్పాక సదయ్య ఉప సర్పంచ్ గుమ్మడి సంపత్ ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు సంగెంమండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార మండల నాయకులు మాధవరెడ్డి నరహరి మరియు వార్డు మెంబర్లు అశోక్ రాధిక రమేష్ రాధిక భాస్కర్. పత్తిపాక రమేష్ రామకృష్ణ బాలరాజు సతీష్ గోపాల్, కళింగం ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు: జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం; జూన్ 16:**




బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సీసాలు మరియు ఇతర వ్యర్థాలను విచ్చలవిడిగా పడేయడం వంటి చర్యలను సహించబోమని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ హెచ్చరించారు. మంగళవారం జన్నారం మండలంలోని మార్కెట్ యార్డ్, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్ తదితర ఖాళీ ప్రదేశాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలగడమే కాకుండా, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. మద్యం సేవించి సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలను అక్కడక్కడా పడేయడం పర్యావరణానికి హానికరమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే మండలంలో గంజాయి విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు కట్టుబడి ఉన్నామని ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం

## తలసేమియా బాధితులకు అండగా ఉంటాం: డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్

**నూతన డీఎంహెచ్ఓకు, అడిషనల్ డీఎంహెచ్ఓకు తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఘన సన్మానం**



**మన దునియా,మంచిర్యాల; జూన్16:**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎంహెచ్ఓ) నూతన అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్‌ను తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డీఎంహె చ్ఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సమస్యలను డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్లారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన మందులు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అత్యంత ఖరీదైన హైడ్రాక్సీ యూరియా, పెంటెడ్ సోడా మెంట్ వంటి మందులను ప్రత్యేకంగా తెప్పించి ఉచితంగా అందించడంలో విశేష కృషి చేసిన అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధాకర్ నాయక్‌ను సొసైటీ సభ్యులు ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధి కాసర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని బాధితుల ఆరోగ్య పరిస్థితిని వివరించి, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. బాధితులకు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలోని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు వైద్య శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధితులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని, సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జా వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బండ అవినాష్, జాయింట్ సెక్రటరీ రత్నం తిరుపతి, ప్రతినిధులు దుర్గం ప్రవీణ్ కుమార్, దుర్గం ప్రవీణ్, గాండ్ల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుట్టిందనే కారణంతో భార్యను వదిలేసిన భర్త..

**మరో మహిళతో సహజీవనం..**

**ఇద్దరు మగ పిల్లలకు తండ్రి.. న్యాయం చేయాలంటూ బాధితురాలి ఆవేదన**

**మన దునియా,హైదరాబాద్:జూన్16**



హైదరాబాద్:- ఆడపిల్ల పుట్టిందనే కారణంతో భార్యను, కుమార్తెను వదిలేసిన భర్త అనంతరం మరో మహిళతో సహజీవనం చేస్తూ ఇద్దరు మగ పిల్లలకు తండ్రిగా మారాడంటూ ఓ మహిళ చేసిన ఆరోపణలు సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనంగా మారాయి. తనకు, తన కుమార్తెకు న్యాయం చేయాలని బాధిత మహిళ అధికారులను ఆశ్రయించింది. వనపర్తి జిల్లాకు చెందిన అర్చనకు 2012లో అదే జిల్లాకు చెందిన రవితో వివాహం జరిగింది. వివాహానంతరం ఉమ్మడి కుటుంబం పేరుతో ఇంటి పనులు, వ్యవసాయ పనులు చేయించడంతో పాటు అత్తింటి వేధింపులు ఎదుర్కొన్నానని అర్చన ఆరోపించింది. ఆడపిల్ల పుట్టిన తర్వాత భర్త, అత్తింటి వారి వైఖరిలో మార్పు వచ్చిందని, తనను నిర్లక్ష్యం చేయడం ప్రారంభించారని తెలిపింది. తనకు దూరంగా ఉంటూ హైదరాబాద్‌కు మకాం మార్చిన రవి, మరో మహిళతో సహజీవనం చేస్తూ ఇద్దరు మగ పిల్లలకు తండ్రిగా మారాడని ఆరోపించింది. తనకు ఆడపిల్ల పుట్టిందనే కారణంతో భర్త రవి వనపర్తి కోర్టులో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశాడని, అయితే ఆ పిటిషన్‌ను న్యాయస్థానంలో వాదనలు కొనసాగుతున్నాయని, సెటిల్మెంట్ కోసం ఈనెల 28న ఫైనల్ హియరింగ్ ఉండగా న్యాయస్థానం కు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నట్లు బాధితురాలు పేర్కొంది. ఇటీవల కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో భర్త నివాసం వద్దకు వెళ్లిన అర్చన, అతడు మరో మహిళతో కలిసి జీవిస్తున్న విషయాన్ని గుర్తించినట్లు తెలిపింది. దీంతో తనకు, తన కుమార్తెకు న్యాయం చేయాలని, భరణం ఇప్పించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం భర్త ఇంటి ముందు ఆందోళనకు దిగింది. ఈ ఘటనపై మహిళా సంఘాలు, పోలీసు అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని బాధిత కుటుంబం కోరుతోంది. సరూర్నగర్ పోలీసులు పూర్వా పరాలు పరిశీలి స్తున్నారు.

# నీట్ (యూజీ)-2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు..!

- **జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**
- **జిల్లాలో 10 కేంద్రాల్లో హాజరుకానున్న 3,148 మంది అభ్యర్థులు**
- **అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**మన దునియా,కడప:జూన్ 16**



జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 ప్రవేశ పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో "నీట్" పరీక్ష నిర్వహణపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, డిఆర్వో మల్లికార్జునుడు, సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు కీలక సూచనలు చేశారు. జూన్ 21న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న ఈ పరీక్షకు వైఎస్సార్ కడప జిల్లాలో మొత్తం 3,148 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో కడప పట్టణ పరిధిలో 2,386 మంది, ప్రొద్దుటూరు పరిధిలో 762 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారని.. కడపలో 8 కేంద్రాలు, ప్రొద్దుటూరులో 2 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడపలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 418 మంది, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో 408 మంది, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 360 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. వైఆర్‌జెడ్‌పీహెచ్ బాలికల పాఠశాల, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ పురుషుల కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులం కేంద్రాల్లో ఒక్కో కేంద్రంలో 240 మంది చొప్పున పరీక్షకు హాజరుకానున్నారన్నారు. అలాగే ప్రొద్దుటూరులోని యోగి వేమన విశ్వవిద్యాలయం వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అత్యధికంగా 528 మంది, ఏబీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 234 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారన్నారు. పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 264 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల ప్రవేశం, బయోమెట్రిక్ ధృవీకరణ, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, జామర్లు, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్లు, వైద్య సదుపాయాలు, అంబులెన్స్ సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని, నిబంధనల అమలులో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక గదులు, స్క్రైబ్ సౌకర్యం, అదనపు సమయం వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన అనంతరం ఓఎంఆర్ షీట్ల సీలింగ్, భద్రపరిచే ప్రక్రియ, పోస్టల్ డిస్పాచ్, గోప్య పరీక్షా సామగ్రి రవాణా తదితర అంశాలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. నీట్ పరీక్ష దేశవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన వైద్య విద్య ప్రవేశ పరీక్ష కావడంతో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి పరీక్షను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకుని అవసరమైన ధ్రువపత్రాలతో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నీట్ (యూజీ)-2026 పరీక్షను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో తల్లిదండ్రులు, బంధువులు గుమికూడకుండా సహకరించాలని కోరారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, అభ్యర్థులు ముందుగానే ప్రయాణం ప్రారంభించాలని సూచించారు. పరీక్షా సామగ్రి రవాణా, భద్రత, కేంద్రాల పర్యవేక్షణపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరించినా, పరీక్ష నిబంధనలను ఉల్లంఘించేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడప, ప్రొద్దుటూరు సిటీ కో ఆర్డినేటర్స్ మునీష్ మీనా, జయచంద్రా రెడ్డి, పోలీసు, రెవెన్యూ, ఏపీఎస్పీడిసిఎల్, మెడికల్, లేబర్, డిసేబుల్, పోస్టల్ తదితర అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు...

## మండల తోగు గుత్తి కోయ గూడెంలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన ములుగు జిల్లా ఎస్పీ

**గుత్తి కోయ గుంపులలో కనీస మౌలిక సదుపాయల కల్పనకు తనవంతుగా సహకరిస్తారని హామీ**

**మన దునియా,ములుగు జిల్లా,పస్రా:జూన్ 16**



అధికారులతో కలిసి ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ మండల తోగు గుత్తి కోయ గుంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ గుత్తి కోయ పెద్దల నుంచి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున పస్ర సర్కిల్ పరిధిలోని గుత్తి కోయ విద్యార్థులకు పస్ర సిఐ ఆధ్వర్యంలో స్కూలు బ్యాగ్ లు పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలియచేశారు. దానితో పాటు గుత్తి కోయ గుంపులు అడవులలో ఉన్నందున అటవీ శాఖ పరిధి లో ఉన్నందున వాటికి పూర్తి స్థాయిలో రోడ్డు వేయలేమని, కానీ రాకపోకలకు వీలుగా ఉండేలా మట్టి రోడ్డు వేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వీలైనన్ని సోలార్ లైట్ లు కూడా పెట్టిస్తామని హామీ ఇచ్చారు. గుత్తి కోయ ప్రజలు ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వచ్చినందున వారికి కులం సర్టిఫికెట్ లు జారీ చేసే అంశం తమ పరిధిలో లేదని, అయినప్పటికీ ప్రభుత్వం దృష్టికి, మంత్రి సీతక్క దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చారు. రేపు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నందున గుత్తి కోయ యువత అట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇవే కాక వారికి ఎప్పుడూ ఎటువంటి సహాయం కావలసి వచ్చినా స్థానిక ఎస్సై, సిఐ లను సంప్రదించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్కూలు బ్యాగ్ లు పంపిణీ చేసి, అనంతరం యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేశారు. తదనంతరం మండల తోగు పాఠశాల ఆవరణలో ఎస్పీ, డీఎస్పీ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్,తాడ్వాయి ఎస్సై జగదీష్, పస్ర ఎస్సై తాజుద్దీన్, నార్లపూర్ ఎస్సై కమలాకర్ పాల్గొన్నారు

## విదేశీ ఉద్యోగాల పేరుతో రూ.24.85 లక్షల మోసం..

**నకిలీ ఏజెంట్ అరెస్ట్ చేసిన మిల్స్ కాలనీ పోలీసులు**

**మన దునియా,వరంగల్:జూన్16**

యూకే, యూరప్ దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగులను రూ.24.85 లక్షల మేర మోసం చేసిన నకిలీ విదేశీ ఉద్యోగ కన్సల్టెన్సీ నిర్వాహకుడిని ఏజే మిల్స్ కాలనీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఖిలా వరంగల్‌కు చెందిన నాగవెల్లి శ్రీధర్ (45) ఎలాంటి అనుమతులు లేకుండా విదేశీ ఉద్యోగాల కన్సల్టెన్సీ నిర్వహిస్తూ, నకిలీ ఉద్యోగ ఆఫర్ లెటర్లు చూపించి బాధితుల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఈతకోట సూర్య వెంకట్, సంకట ఉదయ్ కిరణ్‌ల నుంచి వీసా, ఉద్యోగాల పేరుతో రూ.24.85 లక్షలు తీసుకున్న శ్రీధర్, ఆ డబ్బును వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు విచారణలో తేలింది. విదేశీ ప్రతినిధుల నుంచి వచ్చిన ఈమెయిల్ ద్వారా మోసం బయటపడగా, బాధితులు డబ్బులు తిరిగి కోరగా కేవలం రూ.2.25 లక్షలు మాత్రమే చెల్లించి మిగిలిన మొత్తాన్ని ఎగ్గొట్టినట్లు పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా డబ్బులు అడిగిన బాధితులను బెదిరించినట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని వద్ద నుంచి ఒక మొబైల్ ఫోన్, రూ.100 నాన్-జుడీషియల్ స్టాంప్ పేపర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జుడీషియల్ రిమాండ్ విధించారు. పరారీలో ఉన్న అతని భార్య నాగవెల్లి అచల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. విదేశీ ఉద్యోగాల కోసం డబ్బులు చెల్లించే ముందు కన్సల్టెన్సీల గుర్తింపు, రిజిస్ట్రేషన్ వివరాలు తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని వరంగల్ పోలీసులు ప్రజలకు సూచించారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు జూలై 15 వరకు గడువు

**హైకోర్టు కీలక ఆదేశాలు.. అనుబంధ సౌకర్యాలు యథాతథం**

**జి.ఓ. 252 సవాల్ పిటిషన్లపై విచారణ.. తదుపరి వాయిదా జూలై 22కు**

**మన దునియా,హైదరాబాద్ జూన్:16**

తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది జర్నలిస్టులకు తెలంగాణ హైకోర్టు భారీ ఊరట కల్పించింది. ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 జూలై 15 వరకు పొడిగిస్తూ సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది.

**పిటిషన్లపై విచారణ:**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎంఎస్ నెం. 252, దానికి సంబంధించిన సవరణలను సవాల్ చేస్తూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్‌తో పాటు పలువురు జర్నలిస్టులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది.పిటిషనర్ల తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపిస్తూ, ప్రభుత్వ ఉత్తర్వుల చెల్లుబాటును ప్రశ్నించారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు అక్రిడిటేషన్‌కు సంబంధించిన అన్ని సౌకర్యాలను కొనసాగించాలని, జర్నలిస్టుల విధులకు ఆటంకం కలగకుండా చూడాలని కోర్టును కోరారు.

**ప్రభుత్వ వాదన.. కోర్టు ఆదేశం:**

రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్పెషల్ అడ్వకేట్ జనరల్ హాజరై ప్రభుత్వ వైఖరిని ధర్మాసనానికి వివరించారు. ఇరువైపుల వాదనలు విన్న అనంతరం హైకోర్టు, ప్రస్తుతం ఉన్న అన్ని అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును మరో నెల రోజుల పాటు, అంటే 2026 జూలై 15 వరకు పొడిగించాలని స్పష్టం చేసింది.

**జర్నలిస్టులకు ఊరట:**

ఈ తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరుకావడంతో పాటు, బస్ పాస్, రైల్వే రాయితీ, హెల్త్ కార్డు వంటి అక్రిడిటేషన్‌కు అనుబంధంగా ఉన్న అన్ని సౌకర్యాలను కొనసాగించుకోగలుగుతారు. వృత్తిపరమైన బాధ్యతల నిర్వహణకు ఉన్న అనిశ్చితి తొలగిపోవడంతో మీడియా వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.



**లెక్కలు బయటపెట్టాలని పిటిషన్:**

ఈ కేసులో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ తరఫున అడ్వకేట్ బర్కత్ అలీ ఖాన్ ఒక ఇంటర్‌లాక్యూటరీ అప్లికేషన్ కూడా దాఖలు చేశారు. అక్రిడిటేషన్ కోసం వచ్చిన మొత్తం దరఖాస్తులు, జారీ చేసిన కార్డులు, తిరస్కరించిన దరఖాస్తుల సంఖ్యతో పాటు వాటి తిరస్కరణకు గల కారణాలను కోర్టు ముందు ఉంచాలని ఆయన కోరారు. ఈ దరఖాస్తును తదుపరి విచారణలో ధర్మాసనం పరిశీలించనుంది.

**"ఇది తాత్కాలికమే.. పోరాటం ఆగదు":**

హైకోర్టు నిర్ణయాన్ని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఘౌస్ మొహియుద్దీన్ స్వాగతించారు. "జర్నలిస్టులకు ఇది పెద్ద ఉపశమనం. అయితే ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. అక్రిడిటేషన్ విధానంలో పారదర్శకత కోసం, శాశ్వత పరిష్కారం కోసం మా న్యాయపోరాటం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

**తదుపరి విచారణ జూలై 22న:**

ఈ కేసు తదుపరి విచారణను కోర్టు 2026 జూలై 22కు వాయిదా వేసింది. అప్పటి వరకు రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎలాంటి ఆందోళన లేకుండా తమ విధులను నిర్వర్తించుకోవచ్చు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా మీడియా వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. అక్రిడిటేషన్ విధానాలు, వాటి అమలుపై ఉన్న ఆందోళనలను మరోసారి వెలుగులోకి తెచ్చింది.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పనతో ఆర్థిక స్వావలంబన సాధ్యం





**గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి ఆధారిత నైపుణ్య శిక్షణలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**నాణ్యమైన ఉత్పత్తులతో మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**మన దునియా,ములుగు జిల్లా:జూన్ 16**

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి ఆదాయ మార్గాలు పెరిగేలా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ములుగులోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మదర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించనున్న కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఇంటి వద్ద నుంచే చేయగలిగే టైలరింగ్, కుట్టు మిషన్, చిన్న స్థాయి ఉత్పత్తి యూనిట్లు వంటి ఉపాధి మార్గాలు గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయ వనరులుగా మారతాయని తెలిపారు. ఉపాధి కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దే కుటుంబ అవసరాలు తీర్చుకుంటూ ఆదాయం పొందే అవకాశాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు.అదేవిధంగా అటవీ ప్రాంతాల్లో లభించే విస్తారాకులు, తేనె, ఇప్పపూల వంటి సహజ వనరులను మహిళా సంఘాల ద్వారా విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేసి మార్కెట్‌లోకి తీసుకెళ్లే విధంగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఉత్పత్తుల విషయంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నాణ్యతను కాపాడుకుంటే వినియోగదారుల విశ్వాసం పెరిగి మార్కెట్‌లో మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.ములుగు జిల్లా పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రాబోయే పుష్కరాలు, మేడారం, బొగత జలపాతం, రామప్ప, లక్నవరం వంటి ప్రాంతాలకు వచ్చే సందర్శకులను దృష్టిలో పెట్టుకుని మహిళా సంఘాలు ఇప్పటి నుంచే స్థానిక ఉత్పత్తుల తయారీ, విక్రయాలపై దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. గ్రామీణ మహిళలు అన్ని రంగాల్లో ముందుండేలా సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మదర్ ఫౌండేషన్ ప్రతినిధులు, డిఆర్డిఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.

## గంజాయి పట్టివేత -- ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

**మన దునియా,భూపాలపల్లి జిల్లా:జూన్16**



భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో సీసీఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాంబులగడ్డ ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న గడ్డిగానిపల్లికి చెందిన సెగ్గం సాయి వర్ధన్, సెగ్గంపల్లికి చెందిన దాసరి వంశీ, దుర్గం మహార్షిలను అదుపులోకి తీసుకుని విచారించగా. వారు ఇచ్చిన సమాచారంతో గంజాయి సరఫరా చేస్తున్న ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం, రొయ్యూరు గ్రామానికి చెందిన జాడి మనోజ్, దుర్గం కిరణ్‌లను కూడా అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుండి మొత్తం 210 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు నిమిత్తం భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని, గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## "స్నేహితుల పిలుపుతో బయలుదేరి తిరిగిరాని లోకాలకు.. బర్త్‌డే రోజునే యువకుడి విషాదాంతం"

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం; జూన్ 16:**





పుట్టినరోజు వేడుకలను జరుపుకునేందుకు స్నేహితుల వద్దకు వెళు తున్న ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాదకర ఘటన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామంలో విషాదాన్ని నింపింది.గ్రామానికి చెందిన గుండ రాకేష్ (22) హైదరాబాద్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు అభ్యసిస్తున్నాడు. మంగళవారం అతని పుట్టినరోజు కావడంతో స్నేహితులు అర్ధరాత్రి తర్వాత వేడుకలకు రావాలని ఫోన్ చేయగా, తాను ఉన్న ప్రదేశం నుంచి బైక్‌పై బయలుదేరాడు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో అతని బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాకేష్ మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.మృతుడు చింతగూడ గ్రామానికి చెందిన గుండ మల్లేష్, సుజాత దంపతుల పెద్ద కుమారుడు. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్న ఈ కుటుంబంలో పెద్ద కుమారుడు రాకేష్ మృతి చెందడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ కుమారుడు ఉన్నత చదువులు పూర్తి చేసి మంచి స్థాయికి చేరుకుంటాడని ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, ఇలా అకాల మరణం చెందడం తట్టుకోలేకపోతున్నామని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.పోస్టుమార్టం అనంతరం రాకేష్ మృతదేహాన్ని స్వగ్రామమైన చింతగూడకు తీసుకువచ్చారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.బుధవారం ఉదయం రాకేష్ అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ సుతారి సుమలత--వినయ్ కుమార్ తెలిపారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

## ఇకపై డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో దగ్గు మందులు..

**మన దునియా,న్యూఢిల్లీ:జాన్ 16**

దేశంలో దగ్గు మందు కొనుగోలుపై కేంద్ర ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.ఇకపై డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో దగ్గు మందులు విక్రయించాలని స్పష్టం చేస్తూ సరికొత్త నిబంధనలను తీసుకువచ్చింది.ఈ మేరకు 1945 నాటి ఔషధ నిబంధనలలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కీలక సవరణలు చేసింది. ఇప్పటివరకు సాధారణంగా లభించే దగ్గు నివారణ మందులను షెడ్యూల్ 'కె' జాబితా నుండి తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ముఖ్య విశేషాలు..

తప్పనిసరి అయిన ప్రిస్క్రిప్షన్.

దగ్గు, జలుబు ఉపశమనం కోసం వాడే సిరప్‌లను ఇకపై మెడికల్ షాపుల్లో నేరుగా కొనుగోలు చేయడానికి వీల్లేదు. అర్హత కలిగిన డాక్టర్ రాసిచ్చిన చిట్టీ ఉంటేనే ఫార్మసిస్టు ఈ మందులను అందించాల్సి ఉంటుంది.

నిబంధనల్లో మార్పు..

1945 నాటి మెడిసిన్ రూల్స్‌కు సవరణలు చేయడం ద్వారా ఈ కొత్త నిబంధనను అమలులోకి తెచ్చారు.?షెడ్యూల్ 'కె' నుంచి తొలగింపు: సాధారణంగా షెడ్యూల్ 'కె' పరిధిలో ఉండే మందులకు కొన్ని మినహాయింపులు ఉంటాయి.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఖమ్మం బాలిక హత్య ఘటనపై వరంగల్‌లో రజక సంఘాల నిరసన ర్యాలీ

**మన దునియా,వరంగల్:జూన్16**




ఖమ్మం జిల్లాలో 12 ఏళ్ల రజక బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ రజక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నుంచి చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడు ఎండి గౌస్ పాషాపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో వేగంగా విచారణ జరిపి మరణదండన విధించాలని కోరారు. రాష్ట్రంలో రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చేసి రజకులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నూతనకంటి ఆనందం, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల భిక్షపతి, ఐఎంఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ చల్లగురుగుల దళపతి, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వరాజు రాజ్‌కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు శనిగరం శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, జిల్లా నాయకులు భోగి సురేష్, దొడ్డిపాటి శేఖర్‌తో పాటు చాగంటి ఓం ప్రకాష్, కంద్రాతి రమేష్, కొత్తపల్లి రాజు, ఐలోని శంకర్, నాగపురి మొగిలి, ఐలోని రాజు, ఐలోని వెంకటేశ్వర్లు, రాముల బాబు, కొత్తకొండ శీను, ఐలోని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?

ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎన్త్ర పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.

# గుమ్మడిదొడ్డి పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు






**మన దునియా ,వాజేడు ,16**

ఈరోజు గుమ్మడిదొడ్డి పాఠశాలలో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా పాఠశాలలో కొత్తగా చేరిన నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు ఈ విశేష కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భరత్ కుమార్ ఏ ఏ పి కమిటీ చైర్మన్ మరియు సభ్యులు అలాగే ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు చైర్మన్ సభ్యులు మరియు గురువు అభినందిస్తూ వారి విద్యాభ్యాసం విజయవంతంగా సాగాలని ఆశీస్సులు అందజేశారు నూతన విద్యార్థులు తల్లిదండ్రులుపాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి ప్రసాద్ ఉపాధ్యాయులు రాజు పాల్గొన్నాడు నూతన విద్యార్థులకు సర్పంచ్ పలకలు బలపాలు పంపిణీ చేయడం జరిగింది

## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.






మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# టీజీ20 లీగ్ టైటిల్ స్పాన్సర్ గా శ్రీనిధి యూనివర్సిటీ...

# బ్రాండ్ అంబాసిడర్ గా విజయ్ దేవరకొండ

**రాష్ట్రంలోని యువ క్రికెట్ ప్రతిభను వెలికితీయడమే ప్రధాన లక్ష్యం**

**ఈ నెల 21 నుంచి 8 ఫ్రాంఛైజీ జట్లతో తొలి సీజన్ ప్రారంభం**

**విజేతకు కోటి, రన్నరప్‌కు రూ. 50 లక్షల ప్రైజ్ మనీ**

**ప్రారంభ వేడుకల్లో సంగీత దర్శకుడు తమన్ మ్యూజిక్ కన్సర్ట్**




తెలంగాణలో యువ క్రికెట్ ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ టీ20 లీగ్' (టీజీ20 లీగ్ 2026)కు ప్రముఖ సినీ నటుడు విజయ్ దేవరకొండ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. ఈ లీగ్‌కు శ్రీనిధి యూనివర్సిటీ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు జాతీయ స్థాయి గుర్తింపు, మెరుగైన అవకాశాలు కల్పించడమే ఈ లీగ్ ప్రధాన ఉద్దేశం. ఈ నెల 21న 'టీజీ20' లీగ్ తొలి సీజన్ ప్రారంభం కానుంది. మొత్తం ఎనిమిది ఫ్రాంచైజీ జట్లు ఈ టోర్నమెంట్‌లో తలపడనున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్, అన్విత్ ఖమ్మం ఏసెస్ జట్లు పోటీపడతాయి. హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు తమ తొలి మ్యాచ్‌ను జూన్ 23న ఆడనుంది. ఉప్పల్ స్టేడియంతో పాటు నగరంలోని ఇతర ప్రధాన మైదానాల్లో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ లీగ్‌లో ఐపీఎల్ నిబంధనలనే అమలు చేస్తున్నప్పటికీ, 'ఇంపాక్ట్ ప్లేయర్' నిబంధనను మాత్రం మినహాయించారు. టోర్నీ విజేతకు రూ. కోటి, రన్నరప్‌కు రూ. 50 లక్షలు, మూడు మరియు నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు చెరో రూ. 25 లక్షల చొప్పున ప్రైజ్ మనీ అందజేయనున్నారు. క్రికెట్ అభిమానులను ప్రోత్సహించేలా టికెట్ ధరలను కేవలం రూ. 50, రూ. 100గా నిర్ణయించారు. బుధవారం ట్యాంక్ బండ్‌పై నిర్వహించనున్న ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరగనుంది. 21వ తేదీన తొలి మ్యాచ్‌కు ముందు ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ మ్యూజికల్ కన్సర్ట్, లేజర్ షో వంటి ప్రత్యేక ఆకర్షణలు ఉంటాయని టీజీ20 లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ ఆగం రావు తెలిపారు. విజయ్ దేవరకొండ స్టార్‌డమ్ ఈ లీగ్‌కు మరింత ప్రచారం తీసుకువస్తుందని, యువ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీలంక ఆటగాళ్లతో గొడవ.. వైభవ్ సూర్యవంశీపై చర్యల గురించి బీసీసీఐ కార్యదర్శి ఏం చెప్పారంటే?

**శ్రీలంక ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగిన వైభవ్ సూర్యవంశీ**

**యువ క్రికెటర్‌పై క్రమశిక్షణ చర్యలు ఉండవని చెప్పిన బీసీసీఐ కార్యదర్శి**

**టోర్నీపై ఏకాగ్రత దెబ్బతినకూడదనే ఈ నిర్ణయమని వెల్లడి**



భారత యువ క్రికెట్ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం లేదని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శి స్పష్టం చేశారు. సోమవారం శ్రీలంక-ఏ జట్టుతో జరిగిన మ్యాచ్ అనంతరం మైదానంలో చోటుచేసుకున్న వాగ్వాదం, తోపులాట నేపథ్యంలో, ఆటగాళ్లు టోర్నమెంట్‌పైనే దృష్టి సారించాలని, ఇతర పరిణామాల వల్ల వారి ఏకాగ్రత దెబ్బతినకూడదని బీసీసీఐ భావిస్తోంది. దంబుల్లా వేదికగా జరిగిన ట్రై-నేషన్ సిరీస్ వన్డే మ్యాచ్‌లో భారత్-ఏ, శ్రీలంక-ఏ జట్లు 265 పరుగుల వద్ద సమంగా నిలిచాయి. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. ఈ సూపర్ ఓవర్‌లో శ్రీలంక-ఏ జట్టు విజయం సాధించింది. అయితే, మ్యాచ్ ముగిసిన వెంటనే శ్రీలంక ఆటగాళ్లు, వైభవ్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరగగా, శ్రీలంక వికెట్ కీపర్ నిరోషన్ డిక్వెల్లాతో పాటు ఇతర సహచర ఆటగాళ్లు జోక్యం చేసుకుని వారిని విడదీశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ, "మా ఆటగాళ్లు టోర్నమెంట్‌పైనే దృష్టి పెట్టాలని మేము కోరుకుంటున్నాం. అనవసర విషయాల వల్ల వారి ఏకాగ్రత దెబ్బతినకూడదన్నదే మా ఉద్దేశం" అని స్పోర్ట్‌స్టార్‌కు వివరించారు. ఈ విషయంలో భారత జట్టు యాజమాన్యం కూడా వైభవ్‌కు పూర్తి మద్దతుగా నిలిచింది.

# మెస్సీ, రొనాల్డో సరసన భారత మహిళా క్రికెటర్.. స్మృతి మంధానకు అరుదైన గౌరవం

**టైమ్ 100 అత్యంత ప్రభావశీలుర జాబితాలో స్మృతి మంధాన**

**ఈ ఘనత సాధించిన ఏకైక భారత క్రీడాకారిణిగా గుర్తింపు**

**మెస్సీ, రొనాల్డో, లెబ్రాన్ జేమ్స్ వంటి దిగ్గజాల సరసన చోటు**

**రికార్డులు, జట్టు విజయాలతో మహిళల క్రికెట్‌లో ఆమెది కీలక పాత్ర**

**డబ్ల్యూపీఎల్ టైటిళ్లు, ప్రపంచకప్ విజయంతో అరుదైన రికార్డులు**

భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని సొంతం చేసుకుంది. ప్రఖ్యాత 'టైమ్' మ్యాగజైన్ 2026 సంవత్సరానికి గాను ప్రకటించిన 'క్రీడారంగంలో 100 మంది అత్యంత ప్రభావశీల వ్యక్తుల' జాబితాలో ఆమెకు చోటు దక్కింది. ఈ జాబితాలో స్థానం పొందిన ఏకైక భారత క్రీడాకారిణిగా స్మృతి నిలవడం విశేషం. ఈ ఘనతతో ఆమె ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనెల్ మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో, బాస్కెట్‌బాల్ స్టార్ లెబ్రాన్ జేమ్స్ వంటి ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారుల సరసన చేరింది. ప్రపంచ క్రీడారంగాన్ని తమ ప్రతిభ, నాయకత్వ పటిమ, పెట్టుబడులతో ప్రభావితం చేస్తున్న క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులతో ఈ జాబితాను రూపొందించినట్లు టైమ్ మ్యాగజైన్ వివరించింది. మహిళల క్రికెట్‌లో సరిహద్దులను చెరిపేస్తూ, అద్భుతమైన వ్యక్తిగత రికార్డులతో పాటు జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నందుకే స్మృతిని ఈ జాబితాలో చేర్చినట్లు తన ప్రొఫైల్‌లో పేర్కొంది. "స్మృతి కోసం రికార్డులు బద్దలవుతూనే ఉన్నాయి" అని ప్రశంసించింది. స్మృతి మంధాన సాధించిన పలు రికార్డులను కూడా టైమ్ మ్యాగజైన్ ప్రత్యేకంగా ప్రస్తావించింది. దేశవాళీ వన్డే మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసిన తొలి భారత మహిళగా, మూడు అంతర్జాతీయ ఫార్మాట్లలోనూ (టెస్ట్, వన్డే, టీ20) సెంచరీలు నమోదు చేసిన మొదటి భారత క్రీడాకారిణిగా ఆమె ఘనతను గుర్తుచేసింది. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో 17 సెంచరీలతో అత్యధిక శతకాలు బాదిన క్రీడాకారిణిగా సమంగా నిలిచారని, ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 1,000 వన్డే పరుగులు పూర్తి చేసిన తొలి ప్లేయర్‌గా ఆమె రికార్డు సృష్టించారని వివరించింది. కేవలం వ్యక్తిగత రికార్డులే కాకుండా ఆమె నాయకత్వంలో జట్టుకు అందిన విజయాలను కూడా టైమ్ హైలైట్ చేసింది. 29 ఏళ్ల స్మృతి నాయకత్వంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 2024, 2026 సంవత్సరాల్లో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టైటిళ్లను గెలుచుకుంది. గత ఏడాది జరిగిన ఐసీసీ మహిళల ప్రపంచకప్‌ను భారత్ గెలవడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. ఆ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన వారిలో ఒకరిగా నిలిచింది. 2024లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక అంతర్జాతీయ పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా రికార్డు సృష్టించిన ఆమె, 2025లో తన రికార్డును తానే అధిగమించడం ఆమె నిలకడకు నిదర్శనం.




# బరువు తగ్గడానికి పరుగు ఎంచుకున్నాడు... ఇప్పుడు రికార్డులు తిరగరాస్తున్నాడు!

**దక్షిణాఫ్రికా కామ్రేడ్స్ మారథాన్‌లో భారత రన్నర్ సరికొత్త చరిత్ర**

**6 గంటల 59 నిమిషాల 57 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని రికార్డు సృష్టించారు**

**బరువు తగ్గడం కోసం పరుగు ప్రారంభించి ప్రపంచస్థాయి అథ్లెట్‌గా ఎదిగిన యోగేష్**

దక్షిణాఫ్రికాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'కామ్రేడ్స్ మారథాన్'లో పుణేకు చెందిన అథ్లెట్ యోగేష్ సనప్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. 85.77 కిలోమీటర్ల సుదీర్ఘమైన, అత్యంత కఠినమైన 'అప్ రన్' అల్ట్రా మారథాన్‌ను 7 గంటలలోపు పూర్తి చేసిన తొలి భారతీయుడిగా అరుదైన ఘనత సాధించాడు. ఆదివారం జరిగిన ఈ 99వ ఎడిషన్ రేసులో యోగేష్ 6 గంటల 59 నిమిషాల 57 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని ఈ రికార్డును నెలకొల్పాడు. గత ఏడాది దేవర్ రావు చౌదరి నెలకొల్పిన భారత రికార్డును యోగేష్ ఈ సందర్భంగా అధిగమించాడు. అంతేకాకుండా, గతంలో తన పేరిట ఉన్న 7 గంటల 26 నిమిషాల రికార్డును ఏకంగా 27 నిమిషాల మేర మెరుగుపరుచుకున్నాడు. డర్బన్ నుంచి పీటర్‌మారిట్జ్‌బర్గ్ వరకు ఐదు ప్రధాన ఎత్తైన ప్రాంతాల గుండా సాగిన ఈ రేసులో ఆయన అద్భుతమైన పట్టుదలను ప్రదర్శించారు. "ఈ విజయం ఒక కలలా ఉంది" అని రేసు అనంతరం యోగేష్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారానికి 260 కిలోమీటర్ల మేర సాగించిన కఠోర శిక్షణ, పటిష్ఠమైన ప్రణాళిక వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన తెలిపారు. మహారాష్ట్రలోని బుల్దానా జిల్లాకు చెందిన యోగేష్, బరువు తగ్గడం కోసం 2019లో పరుగును ప్రారంభించాడు. ఒకప్పుడు 88 కిలోల బరువుతో పాటు సయాటికా నొప్పితో బాధపడిన అతడు, పరుగును తన వ్యాపకంగా మార్చుకొని నేడు 'కోచ్ యోసా'గా ఎందరికో శిక్షణ ఇస్తున్నాడు. ఈ ఏడాది మారథాన్‌లో 279 మంది భారతీయులు పాల్గొనగా, పుణేకే చెందిన సార్థ్ సాబుల్ (7:15:08), డాక్టర్ యోగేష్ సతవ్ (7:24:46) కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ప్రపంచంలోని అత్యంత పురాతన, కఠినమైన మారథాన్లలో ఒకటైన 'కామ్రేడ్స్'లో యోగేష్ సాధించిన ఈ విజయం, భారత అల్ట్రా మారథాన్ రన్నింగ్ రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## స్టార్‌డమ్‌తో నాలో అహంకారం పెరిగింది: సమంత



**స్టార్‌డమ్‌ను చూసి ఆశ్చర్యపోయానన్న సమంత**

**వరుస హిట్లతో స్టార్‌డమ్‌కు బానిసయ్యానని వ్యాఖ్య**

**నటిగా అహంకారం పెరిగి తనకు ముగింపు లేదనుకున్నానని వెల్లడి**

**అనారోగ్యంతో తీసుకున్న విరామం ఆలోచనలను మార్చిందన్న హీరోయిన్**

**జూన్ 19న ప్రేక్షకుల ముందుకు 'మా ఇంటి బంగారం' సినిమా**

స్టార్‌డమ్ మత్తులో తాను కూడా కొట్టుకుపోయానని, వరుస విజయాలు తనలో అహంకారాన్ని పెంచాయని ప్రముఖ నటి సమంత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనారోగ్య వల్ల ఇటీవల తీసుకున్న విరామం తన జీవితాన్ని, కెరీర్‌ను కొత్త కోణంలో చూసేలా చేసిందని వెల్లడించారు.'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సమంత తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. "చిన్న పట్టణం నుంచి వచ్చిన ఓ అమ్మాయిగా స్టార్‌డమ్‌ను అనుభవించడం నాకు ఆశ్చర్యంగా అనిపించింది. ప్రేక్షకులు నా పేరును అరుస్తూ, నా సినిమాల కోసం ఎదురుచూడటం చూసి మరింత కష్టపడ్డాను. ఓ దశలో స్టార్‌డమ్ అనే ఆటకు బానిసయ్యాను. ఏడాదిలో ఐదు సినిమాలు చేశాను. అవన్నీ హిట్లు కావడంతో నాకో 'గోల్డెన్ లెగ్' ఉందని అందరూ అనేవారు. ఆ అంచనాలకు తగ్గట్టుగా ఉండాలనే ఒత్తిడిని నేనే నాపై పెట్టుకున్నా" అని చెప్పారు."అప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఇంకా ఎక్కువ సినిమాలు చేయాలనుకునేదాన్ని. నటిగా నాకు ముగింపు ఉండదనుకున్నాను. అదే ఒక రకమైన అహంకారం. కానీ ఆ విరామం తర్వాత నా కెరీర్‌కూ ఓ ముగింపు ఉంటుందనే విషయాన్ని అర్థం చేసుకున్నా. అది నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చింది. తిరిగి సినిమాల్లోకి వస్తే కొన్ని పాత అలవాట్లు మార్చుకోవాలని అప్పుడే నిర్ణయించుకున్నా" అని సమంత తెలిపారు. 2022లో తాను మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో బాధపడుతున్నట్లు సమంత వెల్లడించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె నటించిన 'మా ఇంటి బంగారం' చిత్రం జూన్ 19న విడుదల కానుంది.

# పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన శ్రీముఖి

**సరైన వ్యక్తి కోసం ఎదురుచూస్తున్నానన్న శ్రీముఖి**

**తాను కోరుకున్న వ్యక్తి దొరికిన వెంటనే పెళ్లి చేసుకుంటానని వెల్లడి**

**త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పండి అంటూ నెటిజన్ల స్పందన**

యాంకర్, నటి శ్రీముఖి తన పెళ్లి గురించి చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సమంత తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ... "ఈ సినిమా ప్రారంభమైనప్పుడు సమంత పెళ్లి జరిగింది. ఇప్పుడు సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ అయితే నా పెళ్లి కూడా జరగాలని కోరుకుంటున్నాను" అని నవ్వుతూ వ్యాఖ్యానించింది. సరైన పెళ్లి కొడుకు కోసం ఎదురుచూస్తున్నానని, దొరికిన వెంటనే పెళ్లి చేసుకుంటానని తెలిపింది.ఈ సందర్భంగా ప్రేక్షకులు, సినీ ప్రముఖులు చప్పట్లతో స్పందించగా, అభిమానులు సోషల్ మీడియాలో ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కొందరు "త్వరలో గుడ్ న్యూస్ చెప్పండి" అంటూ సరదా కామెంట్లు చేస్తున్నారు. కాగా, దర్శకురాలు నందినీ రెడ్డి తెరకెక్కించిన 'మా ఇంటి బంగారం' జూన్ 19న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీముఖ కీలక పాత్ర పోషించింది.



# ఆ పాటలో ఇంకాస్త బాగా చేసి ఉండాల్సింది: తమన్నా

**'జైలర్' లో సూపర్ హిట్టయిన 'నువ్వు కావాలయ్యా' సాంగ్**


**ఆ సాంగ్‌లో తన పెర్ఫార్మెన్స్ పై అసంతృప్తిగా ఉన్నానన్న తమన్నా**

**ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనిపించిందని వెల్లడి**

**ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో ఆసక్తికర విషయాల వెల్లడి**

**ప్రస్తుతం సిద్ధార్థ్ మల్హోత్రాతో 'వ్వాన్', 'రాగిణి 3' చిత్రాల్లో నటిస్తున్న తమన్నా**

రజినీకాంత్ నటించిన 'జైలర్' చిత్రంలోని 'నువ్వు కావాలయ్యా' పాట ఎంత పెద్ద హిట్టో అందరికీ తెలిసిందే. ఈ పాటలో తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన నటి తమన్నా, ఆ పాటలో తన పెర్ఫార్మెన్స్ పట్ల తాను సంతృప్తిగా లేనని తాజాగా వెల్లడించారు. ఈ విషయం తెలిసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరా ఖాన్ తన యూట్యూబ్ వ్లాగ్ కోసం ముంబైలోని తమన్నా ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇద్దరూ తమన్నా కెరీర్‌లోని పలు పాటల గురించి మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే 'కావాలయ్యా' పాట ప్రస్తావన వచ్చింది. అప్పుడు తమన్నా మాట్లాడుతూ, "ఆ పాట షూటింగ్ సమయంలో నా నటనపై నేను కొంచెం అసంతృప్తిగా ఉన్నాను. ఇంకా మెరుగ్గా చేసి ఉండాల్సింది అనిపించింది" అని తెలిపారు.దీనికి ఫరా ఖాన్ స్పందిస్తూ, "నువ్వు ఎప్పుడూ ఇంకా బాగా చేయొచ్చు అని భావించే రకం" అని అన్నారు. తాను శిక్షణ పొందిన డ్యాన్సర్‌ని కాదని, 'ఆజ్ కీ రాత్' అనే పాట కోసం 15 రోజులు రిహార్సల్స్ చేశానని, అలాంటి సమయం కేటాయించాలని కోరుకుంటానని తమన్నా వివరించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన 'కావాలయ్యా' పాటకు శ్రీసాయి కిరణ్ సాహిత్యం అందించారు. సింధుజా శ్రీనివాసన్, అనిరుధ్ రవిచందర్ ఆలపించారు. ఇక సినిమాల విషయానికొస్తే, తమన్నా ప్రస్తుతం పలు ఆసక్తికర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'వ్వాన్ -- ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే చిత్రంలో నటిస్తున్నారు. అలాగే, ఆమిర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ హీరోగా నటిస్తున్న 'రాగిణి 3' అనే హారర్ చిత్రంలోనూ ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.







EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com